www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3   సంచిక -258   మంగళవారం 23 డిసెంబర్ 2025   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజీలు -8 వెల - 3/-   01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం


2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### - ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



**పనాజి,డిసెంబర్ 22 జర్నలిస్ట్ జర్నీ న్యూస్** గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### - 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...




## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోని యాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన


2లో

## క్రైస్తవులకు అండగా కూటమి ప్రభుత్వం





## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### - ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీడిసెంబర్ 22 ప్రజావినికిడి,:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి

రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?

పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు

ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి

పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన

కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు


2లో

# యువతకు వేదికగా జనసేన

## 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్




**గుంటూరుడిసెంబర్ 22 ప్రజావినికిడి,:** యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినియోగం అరికట్టడానికే అని వెల్లడి


2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు

హామీలపై మాయ మాటలు చెబితే ఎలా

ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు

మండిపడ్డ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు


2లో

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**పెద్దపల్లి,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**హైదరాబాద్,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** "రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**హైదరాబాద్,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో ఛైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబె, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

## - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 22 ప్రజావినికిడి,:** జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# ఫీజుల బడ్జెట్ విడుదల చేయాలని కాలేజీ విద్యార్థుల భారీ ప్రదర్శన



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** ఫీజుల బడ్జెట్ విడుదల చేయాలని వివిధ కాలేజీ కోర్సులు చదువుతున్న 15 లక్షల మంది విద్యార్థులు 10వేల కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు వేలాది మంది బీసీ విద్యార్థులు బర్కత్ పుర నుంచి నారాయణగూడ వరకు భారీ ప్రదర్శనను రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడారు.ఫీజుల బకాయిలు చెల్లిందాలని రాష్ట్రంలోని 8వేల కాలేజీలలో 15 లక్షల మంది విద్యార్థులు కష్టాలు పడతున్నారు. బిసి,ఎస్సీ,ఎస్టీ పేద వర్గాలు ఉన్నత చదువులు చదువుకొని అభివృద్ధి చెందుతుంటే ప్రభుత్వంలో అగ్రకులాలు ఓర్వలేక పోతున్నారు.ప్రతి దశలో ముఖ్య మంత్రులు మారినప్పుడల్లా ఈ స్కీము అమలుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.బడ్జెటు లేకపోతే మూసి సుందరీకరణకు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు.ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు.వీటికి బడ్జెటు ఎలా వస్తుందని నిలదీశారు.గత రెండు సంవత్సరాల కాలంలో 2 లక్షల 50వేల కోట్లు అప్పులు తెచ్చారు. అలాగే ప్రభుత్వానికి పన్నులు ఇతర ఆదాయ రూపంలో 5 లక్షల కోట్లు వచ్చాయి. ఇంత బడ్జెట్ ఇచ్చిన 6వేల కోట్లు ఇవ్వడానికి పాలకులకు మనసు ఒప్పడం లేదు. కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 6వేల కోట్ల నుంచి 7వేల కోట్ల వరకు కమిషన్లు తీసుకుని బడ్జెటు ఇచ్చారు.ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యను నిర్లక్ష్యం చేయడమే కాదాని విమర్శించారు.బిసిలు బలహీన వర్గాలు చదువు కోరాదనే కుట్ర దాగి ఉంది. బీసీ పేద వర్గాలు చదువుకూని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది.ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది.కేజీలు చెల్లించలేక కాలేజీలు మూత పెడుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వముఫీజులు బడ్జెట్ ను ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.ఈ ప్రదర్శనలో పగిళ్ళ సతీష్,నీల వెంకటేష్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్,జిల్లపల్లి అంజి,అల్లంపల్లి రామకోటి,అనంతుల రామ్మూర్తి గౌడ్, రాందేవ్ మోడీ,నిఖిల్ పటేల్,స్నేహ, మంజుల,మమత, మాధవి,అంజలి, అద్విత,సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నా

**దేవుని బండ తండా గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎం.శ్రీను చౌనాన్**

**దేవునిబండ తండా గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం**

**తండా త్రాగునీటి సమస్య పరిష్కారానికి మొదటి సంతకం చేసిన సర్పంచ్ శ్రీను**



**-అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఎం శ్రీను చౌహాన్ అనే నేను దేవునిబండ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా దేవుడి సాక్షిగా గ్రామ ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..అంటూ ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దేవునిబండ తండా గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎం.శ్రీను చౌహాన్ సోమవారం అట్టహాసంగాఉప సర్పంచ్ తన వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవినిబండ తండా గ్రామ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి గీతా దేవుని బండ తండా గ్రామ ఉప సర్పంచ్ బాదావత్ శామ్ లాల్ వార్డు సభ్యులు పి. మారు,అరుణ,ఎం. వాలీ,డి సుధాకర్,పి బాలాజీ,పి.జాను,డి. సమంత మాజీ జెడ్పీటీసీ బాదావత్ అరుణ గోవింద్ నాయక్ జగన్ శంకర్ చందు ఎన్ సూర్య ఈశ్వర్ పవన్ శంకర్ రామదాస్ జాను సేవ్యా ఎం.గోవింద్ శివ శంకర్ గ్రామ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకెళ్ళండి

**కొత్త సర్పంచులకు "కేకే కృష్ణ" పిలుపు - కొందుర్గు మండలంలో సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన "కేకే"**

**ఉమ్మడి కొందుర్గ్ మండలంలో కేకే కృష్ణ పర్యటన - నూతన సర్పంచులకు జ్ఞాపికలు అందజేసిన కేకే**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పనుల్లో ముందుండి నడిపే శంకరుడు ఒకరైతే.. అభివృద్ధి కార్యోన్ముఖలకు అండగా నిలబడేది కృష్ణయ్య..
ఒకరు అభివృద్ధి చేపడితే మరొకరు అండగా నిలబడి ప్రోత్సహించే తత్వం.. వెరసి కొందుర్గు ఉమ్మడి మండలంలో నూతన సర్పంచులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తూ వారి సంతోషంలో భాగస్వామిగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు కొలువుదీరిన వేళ కృష్ణ అందరు సర్పంచులను ఎంతో అభిమానం గా కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.వారికి జ్ఞాపికలు అందజేశారు. గురుతరమైన బాధ్యతతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన రథసారథులు మీరేనని గుర్తు చేస్తూ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు పుష్కలంగా ఉంటాయని భరోసా ఇచ్చారు.సామాజిక కోణంలో తన వంతు కృషిగా ఏ గ్రామంలో ఎప్పుడైనా సరే తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారికి అభయం ఇచ్చారు.

**సర్పంచులకు శుభాకాంక్షలు..**
కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ తదితర మిత్ర బృందం సోమవారం కొందుర్గు ఉమ్మడి మండలంలో పర్యటించారు.చౌదరి గూడ,కొందుర్గు మండలాల్లోని తంగేళ్లపల్లి సర్పంచ్ చందన గోవర్ధన్, జాకారం సర్పంచ్ జాకారం శేఖర్, ఆగిరాల సర్పంచ్ శేఖర్ రెడ్డి,వెక్కిరాల సర్పంచ్ మోతుకూరి యాదమ్మ, గంగన్నగూడెం సర్పంచ్ విక్రం రెడ్డి,తుపల్లి సర్పంచ్ రామచంద్ర, పీర్జాపురం సర్పంచ్ నరసింహ,గణపురం సర్పంచ్ పావని శివ, రావిరాల సర్పంచ్ తదితరులను ప్రత్యేకంగా కలుసుకొని ప్రమాణ స్వీకారం సందర్భంగా వారికి శుభాభినందనలు తెలియజేస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు. నిన్న కొత్త సర్పంచ్ల కోసం ఉమ్మడి మండలంలో 30కి పైగా విలువైన ప్రత్యేక కుర్చీలను అందజేసిన కృష్ణ సర్పంచుల పట్ల గ్రామ పరిపాలన పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకోగా నేడు సర్పంచులను కలిసి వారిని ప్రోత్సహిస్తూ జ్ఞాపికలు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి,కేకే కృష్ణ మిత్ర బృందం అక్రమ్, వీర్లపల్లి సాజిద్,గుట్ట రాజు తదితరులు ఉన్నారు.

# నేనున్నానని మీకేం కాదనీ..

**కొత్త సర్పంచులకు ఎమ్మెల్యే "శంకరుడి" అభయం..- ప్రమాణ స్వీకారం పండుగలా...**

**కొలువుదీరిన కొత్త సర్పంచులు.. - ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన "ఎమ్మెల్యే శంకర్"**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సుమారు రెండేళ్ల సుదీర్ఘవిరామం తర్వాత గ్రామ పంచాయతీలకు నూతన పాలకవర్గాల రాకతో కొత్త కళ వచ్చింది.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు,వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామపంచాయతీలలో సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు చేశారు.153 గ్రామపంచాయతీలలో 83 మంది పురుషులు సర్పంచులు ఉండగా 70 మంది మహిళలు సర్పంచులుగా ఎంపికయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫరూక్ నగర్,కొత్తూరు, నందిగామ,కేశంపేట, కొందుర్గు,జిల్లేడు చౌదరి గూడ మండలాలలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలను సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఇన్నాళ్లూ పాలకవర్గాలు లేక నిర్వహణ కరువైన కార్యాలయాలకు బూజు దులిపి, రంగులు వేసి తుది మెరుగులు దిద్దారు. తమ గ్రామాలకు కొత్త సర్పంచ్ రాబోతుండడంతో అటు ప్రజల్లోనూ,ఇటు నూతన ప్రజాప్రతినిధుల్లోనూ ఉత్సాహం నెలకొన్నది. ఈ ప్రమాణ స్వీకారంతో పల్లెల్లో మళ్లీ ప్రజాపాలన మొదలై నిలిచిపోయిన అభివృద్ధి పనులు ఊపందుకుంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలను కొన్నింటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం సందర్శించారు. గూడూరులో సర్పంచ్ దయానందం, నందిగామ మండల కేంద్రంలో కొమ్ము కృష్ణ, తాళ్ల గూడెంలో జరిగిన ఆయా గ్రామ పంచాయతీల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సర్పంచులకు శుభాభినందనలు తెలియజేశారు.
తమ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నేనున్నానని మీకేం కాదని భరోసా ఇచ్చారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దశలో పయనించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ప్రమాణ స్వీకారం పండుగలా**
తమ తొలి ప్రమాణ స్వీకారాన్ని పండుగలా నిర్వహించుకోవాలని నూతన ప్రజాప్రతినిధులు నిర్ణయించుకున్నారు. బంధుమిత్రులకు, ఆత్మీయులకు ప్రత్యేక ఆహ్వాన పత్రాలు పంపి మరీ పిలుచుకుంటున్నారు. ప్రమాణ స్వీకారం ముగిసిన అనంతరం గ్రామాల్లో భారీ ప్రదర్శనలు చేపట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు.దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొన్నది.

# క్రైస్తవులకు అండగా కూటమి ప్రభుత్వం

**చర్చిల నిర్మాణం, పాస్టర్లకు గౌరవ వేతనాలు, స్మశాన వాటికలకు ప్రభుత్వ స్థలాలు**

**విజయవాడలో జరిగిన హై టీ కార్యక్రమం**

**ఏ- ప్లస్ కన్వెన్షన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు**



విజయవాడ **డిసెంబర్ 22 ప్రజావినికిడి,**రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తూ అండగా నిలుస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.సోమవారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ నేతృత్వంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా హై టీ ( తేనేటి విందు) సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విజయవాడ నగరంలోని ఏ- ప్లస్ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మత సామరస్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఫరూక్ అన్నారు.ఐదేళ్లు గత ప్రభుత్వంలో క్రైస్తవుల అభివృద్ధి అధోగతి పాలు అయిందని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. క్రైస్తవుల స్మశాన వాటికల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించామన్నారు.ముఖ్యమంత్రి గా చంద్రబాబు హయాంలోనే క్రైస్తవులు జెరూసలెం యాత్రకు ఆర్థిక సహాయం అందించే పథకం తెచ్చి అమలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది జెరూసలేం యాత్రకు నిధులు కేటాయించామని తెలిపారు. గుంటూరులో గతంలో టిడిపి ప్రభుత్వం రూ. 16 కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు పూర్తి కి గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.అదనంగా నిధులు మంజూరు చేసి త్వరలోనే పూర్తి క్రిస్టియన్ భవన్ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హై టీ కార్యక్రమం కోసం జిల్లా కు రూ. 2 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసి ఘనంగా నిర్వహించామన్నారు.గత ప్రభుత్వ వైఖరితో, వ్యవస్థలన్నీ గాడి తప్పి, తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమిప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ కోరారు. ఏసుక్రీస్తు శాంతి, కరుణ బోధనలను ఆచరిస్తూ, క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ,మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్,రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన బిషప్ లు, పాస్టర్లు, దైవ ప్రసంగీకులు, క్రైస్తవ మత పెద్దలు, భారీ ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించండి

**నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సోమవారం రోజు సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబెర్స్ ప్రమాణస్వీకారం సందర్బంగా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామం సర్పంచ్ బోయ అశోక్, ఉప సర్పంచ్ దామోదర రెడ్డి, వార్డు మెంబెర్స్ ఫరూఖ్ నగర్ మండలం కడియాల కుంట తాండ గ్రామ సర్పంచ్ ముడావత్ రాజు నాయక్,ఉప సర్పంచ్,వార్డు మెంబెర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన మంచి అవకాషాన్ని బాధ్యతాయుతంగా రాజకీయాలకు తావులేకుండా నిర్వర్తించాలని అన్నారు.ఎంపీ అరుణమ్మ కూడ ఎంపీ నిధుల నుండి నిధులు ఇస్తారన్నారు.కాబట్టి నిధులు సద్వినియోగ పర్చుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, బల్ వంత్ రెడ్డి,మరాఠి సురేష్,మరాఠి మల్లేష్,బాల్ రెడ్డి, మరాఠి సిద్దయ్య తదితరులు ఉన్నారు.

# బాబు నాయక్ అనే నేను...

## వెల్జర్ల గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఆర్.బాబు నాయక్

## వెల్జర్ల గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం - అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బాబు నాయక్ అనే నేను వెల్జర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..అంటూ ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెల్జర్ల గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఆర్.బాబు నాయక్ సోమవారం అట్టహాసంగాఉప సర్పంచ్ తన వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ, వెల్జర్ల గ్రామ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య,జిపివో విష్ణు,వెల్ జర్ల గ్రామ ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు ఈరమోని పవన్,వడ్ల అనిత,రవి నాయక్, వట్టేల ప్రవలిక,దొడ్డి లక్ష్మి,తుప్పారి రమేష్, వెంకటయ్య నాయక్, కావాలి లక్ష్మయ్య, లావణ్య,తుప్పారి వనజ,చందర్ నాయక్,
వెల్ జర్ల గ్రామ నాయకులు వాడ్యాల లింగారెడ్డి,వాడ్యాల సుధాకర్ రెడ్డి, వాడ్యాల అశోక్ రెడ్డి, కరణం



రాములు,మేక జయరాం రెడ్డి, కృపాకర్ రెడ్డి,కావాలి నర్సింహులు,లష్కర్ నాయక్,అనిమి శివ రాజు గౌడ్,బాలరాజు గౌడ్,జాంగారి జంగయ్య,జాంగారి రవి,పోలేపల్లి విష్ణు గౌడ్,జాంగారి నర్సింహులు,సత్యం రెడ్డి దొడ్డి రవీందర్, కావాలి కేవీఎం, కావాలి యాదయ్య, కావాలిజంగయ్య, కావాలి చిన్ననర్సింహులు,ముఖుంద గౌడ్,దొడల శేఖర్ యాదవ్, తుప్పారి కుమార్ రఘు గౌడ్,ప్రశాంత్ రెడ్డి,తుప్పారి రమేష్, కృష్ణ కుమార్, రఘుపతి యాదవ్,కటికేల నవీన్ కుమార్,మంగలి నరేష్,గ్రామ నాయకులు,వివిధ పార్టీల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## జాకారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నాయినోనిపల్లి చంద్రశేఖర్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడ మండలం జాకారం గ్రామంలో నూతన పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా ముందుండి గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తానని ఎలక్షన్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీలు తర్వాత గ్రామంలోని అందరం సమైక్యంగా ముందుకు సాగి గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు గ్రామస్తులు సహాయస సహకారాలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారధ్యంలో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కంకణ బద్ధుడనై పని చేస్తానని తెలిపారు. ఇక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



హాజరైన కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జాకారం గ్రామంలో సర్పంచ్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధిక నిధులు తెచ్చే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి గ్రామాన్ని రాబోవు రోజులలో ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు తోడ్పాటు అందిస్తామని తెలియజేశారు. సర్పంచ్ గా ఎన్నికైన ఎన్ చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు కేకే కృష్ణ,గుట్ట రాజు,చందు నాయక్,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జుకల్ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా..

### జుకల్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన రాళ్లబండి అయిలమ్మ

**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 22,**
జుకల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని జుకల్ సర్పంచ్ రాళ్లబండి అయిలమ్మ తనయుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జుకల్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాళ్లబండి అయిలమ్మ సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు



రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని జుకల్ గ్రామపంచాయతీలో జుకల్ సర్పంచ్ గా రాళ్లబండి అయిలమ్మ ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సర్పంచ్ రాళ్లబండి అయిలమ్మ తన తనయుడు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ జుకల్ గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని వారు అన్నారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్ని గ్రామ పంచాయతీల కన్న జుకల్ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. తన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచి ముందుకు నడిపించిన అందరికీ శ్రేయోభిలాషులకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన రోల్లు మల్లేష్ గౌడ్,డిప్యూటీ సర్పంచ్ చీపిరి మహేష్ యాదవ్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బుజ్జి గూడ గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఫరూక్ నగర్ మండలం బుచ్చిగూడ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి తాండ్ర కాశీనాథ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ గా రోల్లు మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ గా మహేష్ యాదవ్ తదితర వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ కార్యదర్శి శ్రీలత నూతన పాలవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మార్కెట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి తాండ్ర కాశీనాథ్ రెడ్డి అభినందనలు తెలిపారు.సఖ్యతగా సమైక్యంగా అందరూ కలిసిమెలిసి ఇలాంటి భేదాభిప్రాయాలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకువెళ్లాలని పాలకవర్గానికి కాశీనాథ్ రెడ్డి సూచించారు. గ్రామంలో సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వ సహకారం తప్పకుండా అందుతుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో సహకరించిన ప్రజలకు పార్టీ కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ ఈ సందర్భంగా కాశీనాథ్ రెడ్డి అదేవిధంగా సర్పంచ్ మల్లేష్ గౌడ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అధికారులు పూర్తిస్థాయిలో నూతన పాలకవర్గానికి సహకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు.

## సుల్తాన్ పల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా...

### సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ ఎల్గాని ప్రభాకర్ గౌడ్ ఉప సర్పంచ్ దండు శివకుమార్

**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 22:**సుల్తాన్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గాని ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సుల్తాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్గాని ప్రభాకర్ గౌడ్ సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం



నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీలో సుల్తాన్ పల్లి సర్పంచ్ గా ఎల్గాని ప్రభాకర్ గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఉప సర్పంచ్ దండు శివకుమార్,వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎల్గాని ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ సుల్తాన్ పల్లి గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అయన అన్నారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్ని గ్రామ పంచాయతీల కన్న సుల్తాన్ పల్లి పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.తనకు అన్ని విధాలుగా అండగా నిలిచి ముందుకు నడిపించిన సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కి, గ్రామస్తులందరికీ శ్రేయోభిలాషులకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ముప్పైఐదవ (35) రోజు వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత ఇరువెంటి హేమమాలి నవీన్ కుమార్ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబసభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వమప్ప, వాసవి కన్యాకా పరమేశ్వరి అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాస్ గుప్త,మంజూశ్రీ రఘు, ఎంసాని శ్రీనివాస్,పెద్ది రామ్మోహన్,ఎడ్మ రఘుమరెడ్డి, బొజ్జ ముత్యాలు,కూచి ప్రవీణ్,లక్కాకుల రమేశ్,సప్తగిరి అశోక్, మధురాపూర్ రవి, గార్లపాటి శ్రీను,గౌరి శంకర్ శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ సభ్యులు అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, పొగాకు సురేష్ స్వామి,అల్లాడ శ్రీధర్ స్వామి,సంతోష్ స్వామి,కుకు డాల





విజయ్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి,నమస్తే తెలంగాణ శివ,
సిటికేబుల్ శ్రీను,గడ్డమిది జంగయ్య,పాండు,మేనేజర్ రాజగోపాల్ తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### స్వాములకు ఇరుముడులు

ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడులు కట్టడం జరిగింది.
శ్రీ శబరిగిరీషుని దర్శనానికి ప్రయాణించేలా శ్రీశ్రీశ్రీ గిరీష్ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యములో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, స్వాములు రవి స్వామి,రాజు స్వామి,మల్లేష్ స్వామి, శేఖర్ స్వామి,శివ స్వామి,మని స్వామి,జయంత్ రెడ్డి స్వామి,రమేష్ స్వామి,మణిదీప్ స్వామి,మణికంఠ స్వామి,హరిచరణ్ స్వామి,కళ్యాణ్ స్వామి,ప్రశాంత్ స్వామి,రాజేష్ స్వామి, సాయి చరణ్ స్వామి, అరుణ్ స్వామి,అభి స్వామి,శేఖర్ స్వామి, తదితరులు శబరిమలకు ప్రయాణమయ్యారు.

## నూతన సర్పంచ్ గా పదవి బాద్యులు

**వాజేడు డిసెంబర్ 23 ప్రజావినికిడి**
పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచుగా బాద్యులు చెపట్టిన నూతన సర్పంచ్ బీరబోయిన పార్వతి
సోమవారం ఉదయం గ్రామ పంచాయతీ ఇన్చార్జి, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సందీప్ అద్వర్యంలో పెద్దగొల్లగూడెం సర్పంచ్ గా బీరబోయిన పార్వతి ప్రమాణస్వీకారం చేసి పదవి



బాద్యతలు చేపట్టారు, ఉపసర్పంచ్ గా గగ్గురి వెంకటలక్ష్మణ్, వార్డు సభ్యులు గా అట్టం కౌశల్య, పోలెబోయిన సతీష్, గొంది మొరళికృష్ణ, దబగట్ల నాగశ్రీ, వాసం, జానకమ్మ, వాసం దేవకుమారు ప్రమాణస్వీకారం చేసారు భారత రాజ్యాంగానికి కట్టుబడి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018,నిర్మించిన నియమాల ప్రకారం విధులు బాధ్యతలు పక్షపాతం లేకుండా నిజాయితీ తో పని చేస్తాము అని అన్నారు.ఈ సందర్బంగా గ్రామ మహిళలు,పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలిజేసారు పెద్దలు యూత్ కమిటీ సభ్యులు కలిసి సర్పంచ్ ని శాలువతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు గొంది సాంబయ్య, అట్టం శ్రీనివాసరావు,గొంది కుమారస్వామి, కోరం రాఘవేంద్రరావు, బీరబోయిన ఆదినారాయణ,గొంది వేణుగోపాలరావు, జజ్జరి, సత్యనారాయణ,కోరం వీరనారయణ

## పాలమాకుల గ్రామ నూతన పాలకవర్గానికి అభినందనలు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### పాలమాకుల సర్పంచ్ గా కొట్కూరి కోటేశ్వర్ గౌడ్ ప్రమాణ స్వీకారం






**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 22:**రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలం, పాలమాకుల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కే.కోటేశ్వర్ గౌడ్ ప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్,ఉప సర్పంచ్‌ల, వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్యేని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ఉప సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని, ఎన్నికలు ముగిశాక అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు.పాలమాకుల గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఉంటుందని,నిధుల మంజూరులో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడెపు కుమార్, ప్రభాకర్, పక్కిరుద్దీన్, సురేష్ బాబు,విటల్,దశరథ్, సత్తయ్య,పాశం ఆంజనేయులు,స్థానిక నాయకులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో
# జర్నలిస్టుల నిరసన సక్సెస్..

**అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టుల అరెస్టు తప్పలేదు..**

**జిహెచ్ఎంసిలో విజిలెన్స్ అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారా.?**

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి..**

**కమిషనర్ ను తప్పుతోవ పట్టిస్తున్న టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు..**

**మేము అవినీతి అక్రమాలు చేస్తే ఎవరు చర్యలు తీసుకోలేరని సవాల్ విసిస్తున్న సర్కిల్ అధికారులు..**

**అవినీతి అక్రమాలు చేసే అధికారులు సేఫ్.. ప్రశ్నించే జర్నలిస్టులకే బెదిరింపులు, అక్రమ కేసులు...**

**మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి.. కాంగ్రెస్ వచ్చింది అవినీతి భారీగా పెరిగిపోయింది..**

**అవినీతి అక్రమాలపై మా పోరాటం ఆగదు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను కట్టడి చేయాలని అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జర్నలిస్టును బెదిరించడంతోపాటు దూషించిన ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు ఏకమై సోమవారం ఉదయం 11 గంటలకు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ అవినీతి అక్రమాలపై రాసి రాసి అలసిపోతున్నామని ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో క్రింది స్థాయి ఉద్యోగులు, అధికారులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుంటే ఇక ఎవరు చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు ఓ జర్నలిస్ట్ వివరణ కోరగా ఆయన బెదిరించడంతోపాటు, దూషించడం ఎంతవరకు సమంజసమని ఈ విషయం పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.ఇదే కాకుండా అక్రమ నిర్మాణాలపై వార్తలు రాస్తున్న రిపోర్టర్ల పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని అవినీతి అక్రమాలను కట్టడి చేయలేనప్పుడు మున్సిపల్ చట్టం ఎందుకని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలతో ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ హస్తవ్యస్తంగా మారిందని భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు.




జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం అసలు విధులు నిర్వహించడం లేదా.? అందుకోసమే అక్రమ నిర్మాణాలు ఇలా పెరిగిపోతున్నాయన్నారు.అవినీతి అక్రమాలకు సపోర్ట్ చేసే అధికారులకు ఉన్నంత సపోర్ట్ అవినీతి అక్రమాలను ప్రశ్నించే ప్రజలకు రిపోర్టర్లకు లేదన్నారు. అక్రమాలు చేసి కోట్లు సంపాదించి ప్రశ్నించిన వారిపై అక్రమా కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిందని దీనిపై స్పందించవలసిన ప్రతిపక్ష నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండి ఎవరికి ఉపయోగమని ప్రభుత్వాన్ని ప్రజల ప్రక్షాళన ప్రశ్నించ లేనప్పుడు మరి ప్రతిపక్ష నాయకులు ఎలా అవుతారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది జర్నలిస్టులేనని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అవినీతి అక్రమాలను ప్రశ్నించి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### జర్నలిస్టుల అరెస్ట్

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులను అరెస్టు చేసి సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిహెచ్ఎంసిలో కోట్లల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులను అరెస్టు చేయడం సమంజసం కాదని దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే పూర్తిస్థాయి విచారణ చేపించాలని ముఖ్యంగా ఏసీబీ అధికారులచే టౌన్ ప్లానింగ్ ఏసీపీ,సెక్షన్ అధికారుల తో పాటు డిప్యూటీ కమిషనర్ల అవినీతిపై ఏసీబీ విచారణ చేయాలని జర్నలిస్టులు కోరారు.

## అరెస్టులు ఖండిస్తున్నాం

**.. తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం..**

**భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్..**

అవినీతి అక్రమాలను కట్టడి చేయమన్నందుకు జర్నలిస్టులను అరెస్టు చేయడం ఏమిటని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ ప్రశ్నించారు.మరి అధికారులు అవినీతి అక్రమాలు చేస్తే ఎవరు ప్రశ్నించాలని ప్రతిపక్షాలు చేయవలసిన బాధ్యత జర్నలిస్టులు చేస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతుందని ప్రశ్నించారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టిన జర్నలిస్టులను అరెస్టు చేసిన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి చేతనైతే జర్నలిస్టులు రాసిన సమస్యలపై అవినీతి అక్రమాలపై ప్రభుత్వ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## చౌదర్ గూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

**చౌదర్ గూడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసినమల్చలం లక్ష్మీ లింగం**

**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 22:** చౌదర్ గూడ చౌదర్ గూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం అన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో చౌదర్ గూడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్చలం లక్ష్మీ లింగం సర్పంచిగా విజయం సాధించారు. సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ గ్రామపంచాయతీలో చౌదర్ గూడ సర్పంచ్ గా మల్చలం లక్ష్మీ లింగం ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.చౌదర్ గూడా గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరికీ గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు.చౌదర్ గూడ సర్పంచిగా మల్చలం లక్ష్మీ లింగం, ఉప సర్పంచ్ గా సంతపురి ప్రేమ్ రాజ్, రెండవ వార్డు సభ్యులుగా తాళ్ల జయమ్మ,మూడవ వార్డు సభ్యులుగా బక్కరాజు,నాలుగవ వార్డు సభ్యులుగా కుమ్మరి అరుణ పెంటయ్య, ఐదవ వార్డు సభ్యులుగా మామిళ్ళ సబిత మల్లేష్ యాదవ్,




ఆరవ వార్డు సభ్యులుగా బక్క సుజాత సుధాకర్, ఏడవ వార్డు సభ్యులుగా మల్చలం మోహన్ రావు, ఎనిమిదవ వార్డు సభ్యులుగా మల్చలం మంజుల జంగారావు ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం మాట్లాడుతూ చౌదర్ గూడ గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని వారు అన్నారు.పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్ని గ్రామ పంచాయతీల కన్న జుకల్ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.తన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచి ముందుకు నడిపించిన అందరికీ శ్రేయోభిలాషులకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## నానాజీపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

**నానాజీపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మైలారం సురేఖ రాజు**





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 22** ,నానాజీపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని నానాజీపూర్ సర్పంచ్ మైలారం సురేఖ రాజు అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నానాజీపూర్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి మైలారం సురేఖ రాజు సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని నానాజీపూర్ గ్రామపంచాయతీలో నానాజీపూర్ సర్పంచ్ గా మైలారం సురేఖ రాజు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సర్పంచ్ మైలారం సురేఖ రాజు మాట్లాడుతూ, నానాజీపూర్ గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని వారు అన్నారు.పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్ని గ్రామ పంచాయతీల కన్న నానాజీపూర్ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరంగాపురంలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు

**అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మా విధులను శ్రద్ధసక్తులతో నిజాయితీగా నిర్వహిస్తామని గ్రామ అభివృద్ధికి పాటుపడతామని కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామ నూతన సర్పంచ్ బి రమేష్,ఉప సర్పంచ్ షేర్ ముస్తఫా తదితర వార్డు సభ్యులు పెద్ద ఎత్తున ప్రమాణం చేశారు.సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గ్రామ పెద్దలు సయ్యద్ సాధిక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పాలకవర్గానికి అండగా ఉంటామని గ్రామస్తులు భరోసాయిబాబా గ్రామాన్ని దశదిశ అభివృద్ధి చేస్తామని నూతన పాలకులు చెప్పారు.

### పాలకవర్గానికి అండగా నిలబడతా సయ్యద్ సాదిక్

శ్రీరంగాపురం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గానికి తన వంతు కృషి అందజేస్తానని అభివృద్ధికి అండగా నిలబడతానని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నేత సయ్యద్ సాదిక్ స్పష్టం చేశారు. శ్రీరంగాపురం గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన పలువురి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ బి రమేష్ తో పాటు తన సోదరుడు జమీల్ కుమారుడు సయ్యద్ ముస్తఫా ఉపసర్పంచ్గా పోటీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీరంగాపురం ప్రజలు ఎల్లవేళల తమ కుటుంబాన్ని ఆదరిస్తూ అభిమానిస్తూ ఎంతో మేలు చేశారని వారి రుణం అభివృద్ధి చేసి తీర్చుకుంటామని సయ్యద్ సాదిక్ అన్నారు.నూతన పాలకవర్గానికి తన వంతు అన్ని విధాల సహకారం ఉంటుందని తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.



## జీవో 252 ను వెంటనే సవరించాలి..

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):డిసెంబర్ 22:**



తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 తప్పుల తడకగా, జర్నలిస్టులకు అన్యాయం జరిగేటట్టు ఉదని,ఈ జీవోను పూర్తిగా మరోసారి సమీక్షించి సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ జీవో కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు చేసి మెజారిటీ జర్నలిస్టులకు కీడు చేసేదిగా ఉందని, పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి సోమవారం ప్రభుత్వం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు.గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239 కంటే ఈ జీవో అధ్వాన్నంగా ఉందని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని ఈ జీవోను రద్దు చేయాలని,లేదంటే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ జీవోను వెంటనే సవరించాలని,లేదంటే రాష్ట్రవ్యాపితంగా జర్నలిస్టుల ఆందోళన చేపడతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.



# నర్క్కూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**అంగరంగ వైభవంగా సర్పంచ్‌గా గడ్డం శేఖర్ యాదవ్ ప్రమాణ స్వీకారం**



**ప్రజావినికిడి,(శంషాబాద్): డిసెంబర్ 22:** నర్క్కూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నర్క్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో నర్క్కూడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని నర్క్కూడ గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేసింది.గ్రామ సర్పంచ్‌గా గడ్డం శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ గా నీరటి మహేష్ ముదిరాజ్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ సెక్రటరీగా శ్రీకాంత్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. అలాగే గ్రామంలోని వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి పాలనకు సిద్ధమయ్యారు.మొదటి వార్డు సభ్యురాలిగా పులిమామిడి శాలిని గౌడ్,రెండో వార్డు సభ్యుడిగా కనకమామిడి విష్ణు ముదిరాజ్,మూడో వార్డు సభ్యురాలిగా గూడెపు నీరజ, నాలుగో వార్డు సభ్యురాలిగా లింగం సంధ్యారాణి,ఐదో వార్డు సభ్యురాలిగా లలితా కుమారి,ఆరవ వార్డు సభ్యుడిగా పర్వతం వినోద్ కుమార్,ఏడో వార్డు సభ్యురాలిగా అఖిల, 9వార్డు సభ్యురాలిగా తోట జంగమ్మ,పదో వార్డు సభ్యుడిగా చాట రాజు,పదకొండో వార్డు సభ్యుడిగా బుర్కుంట నాగరాజు,పన్నెండో వార్డు సభ్యుడిగా పర్వతం వెంకటయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు,యువత, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నార్క్కడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని నూతన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బోటి గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

**బోటి గూడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన కల్లె బిక్షపతి**



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 22:** బోటి గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని బోటి గూడ సర్పంచ్ కల్లె బిక్షపతి అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బోటి గూడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కల్లె బిక్షపతి సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని బోటి గూడ గ్రామపంచాయతీలో బోటి గూడ సర్పంచ్ గా కల్లె బిక్షపతి ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ కల్లె బిక్షపతి మాట్లాడుతూ బోటి గూడ గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని వారు అన్నారు.పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్ని గ్రామ పంచాయతీల కన్న బోటిగూడ పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

**కొత్తపల్లి నరసింహ రెడ్డి,సత్యం రెడ్డి -గ్రామాలను అభివృద్ధి పథంలో తీర్చి దిద్దాలి**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూక్ నగర్ మండలంలోని చెల్క చిల్కమర్రి గ్రామంలో బాధ్యతలు చేపడుతున్న సర్పంచ్ అలాగే ఉప సర్పంచ్,వార్డు సభ్యులను గ్రామా అభివృద్ధి పథంలో నడిపించాలని రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కొత్తపల్లి నరసింహ రెడ్డి అన్నారు.నూతన సర్పంచ్ పదవి ప్రమాన స్వీకరణ సందర్భంగా సోమవారం ఆయన సర్పంచ్ చిగుర్ల పల్లి రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ చెన్న కేశవులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికై, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న వారందరినీ ఆయన అభినందించారు.

# ఎంపీడీవో బన్సీలాల్ అధ్యక్షతన అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం జి. అభినవ్ అను నేను ఎలికట్ట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా దైవ సాక్షిగా గ్రామ ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫారుక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన జి. అభినవ్,వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉప సర్పంచ్ జి. అభినవ్ మాట్లాడుతూ ఎలికట్ట గ్రామ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో తెలిపారు. ఎన్నికలవరకే పోటీ ఉంటుందని పోటీలో ఒకరే గెలుస్తారని ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయి కనుక పార్టీలకు అతీతంగా రాగద్వేషాలకు తావులేకుండా గ్రామభివృద్ధి కొరకు అందరం కలిసి మెలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు,మహిళలు యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అటు రాజు .. ఇటు అశోకుడు..

**పల్లె పాలనలో ప్రధాన భూమిక వీరిదే.. - సర్పంచ్ గా ప్రవీణ్ కుమార్ (రాజు) ప్రమాణ స్వీకారం**

**ఉప సర్పంచ్ గా ఎమ్మెల్యే సహచరుడు ఎర్రోళ్ల అశోక్ ప్రమాణం.. - లింగారెడ్డిగూడెంలో వైభవంగా ప్రమాణస్వీకార మహోత్సవం**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఒకవైపు అన్ని రంగాలలో అరితేరిన ప్రవీణుడు (ఎంసీ రాజు)మరోవైపు పల్లె సమస్యలకు ప్రాణమిచ్చే అశోకుడు..ఒకరు సర్పంచ్..మరొకరు ఉప సర్పంచ్..ఇద్దరితో పాటు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం జరిగింది.అత్యంత వైభవంగా జరిగిన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవంలో ప్రత్యేక అధికారి రాజు పాల్గొన్నారు. పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార ఉత్సవం జరిగింది.సర్పంచ్ గా ఎన్నికైన ఎంసీ ప్రవీణ్ కుమార్ (రాజు) ప్రమాణ స్వీకారం చేయగా,అనంతరం ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రధాన అనుచరుడు ఎర్రోళ్ల అశోక్ ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశాడు.వార్డు సభ్యులుగా మేహరాజ్, మాధవి లత,గోదా లక్ష్మయ్య యాదవ్, రంగంపల్లి దీపిక వీరేష్ గౌడ్, ఎర్రోళ్ల మమత అరుణ్ కుమార్,వట్టెల మల్లేష్ యాదవ్,భీష్మ బలమని యాదయ్య, కొన్నింటి సాయిరాం, రంగంపల్లి శశాంకం గౌడ్ ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేశారు.భారీ ఎత్తున జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సుజాత,లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి,అప్పన్న గారి భాస్కర్ రెడ్డి, భూపతి రెడ్డి, రంగంపల్లి రమేష్ గౌడ్, ఫకీర్ భాష,లక్ష్మీకాంత్ రెడ్డి,ఖదీర్,గంటల శంకరయ్య,పరమేష్, రంగంపల్లి బాలరాజు గౌడ్,హరికృష్ణ యాదవ్,సామల వెంకటయ్య బక్కని శీను,ఎర్రోళ్ల రామకృష్ణ, బక్కని రమేష్, చంద్రశేఖర్,షాబాద్ శంకరయ్య,బక్కని కృష్ణయ్య, దాదేమియా,సుధాకర్, లావని అశోక్,పక్కనే నరేష్,దేవా,అరుణ్ కుమార్,బస్తపురం అంజయ్య,బస్తాపురం రమేష్,వట్టెల యాదయ్య,చాకలి బాలయ్య,మైసయ్య, అక్బర్,బక్కని చైతన్య,మంగలి మల్లేష్ గోదా అంజయ్య ధనుంజయ సురేష్ గౌడ్ వివిధ యువజన సంఘాల నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లికి అండగా ఉంటా

**సర్పంచ్ జి గోపాల్ రెడ్డి స్పష్టికరణ - సర్పంచుగా ప్రమాణస్వీకారం**

**ఉప సర్పంచ్ తో సహా మరో 8 మంది వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం**

**ప్రమాణ స్వీకారం చేయించిన అధికారి ఆనంద్ సింగ్**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అయ్యవారిపల్లి గ్రామ ప్రజలకు ఎల్లవేళల అండగా నిలబడతానని గ్రామ నూతన సర్పంచ్ జి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో సర్పంచ్ గోపాల్ రెడ్డి చేత డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా అయ్యవారిపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా చీమల మల్లేష్, వార్డు సభ్యులుగా ఏదిర మంజుల రెడ్డి,ముష్టి సుజాత,కమ్మెర పేట జయమ్మ,యాదయ్య, పిట్టల బాలరాజ్,కటిక శంకర్,పీడెం శ్వేత తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలు అన్ని పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యవారిపల్లి గ్రామంలో ఎన్నికలు లేకుండా ఎంతో నమ్మకంతో తనపై గురుదరమైన బాధ్యత పెడుతూ ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం ఎంతో



సంతోషంగా ఉందని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అయ్యవారిపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారని బ్రిడ్జి నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా నిబద్ధతగా నిజాయితీగా గ్రామ పరిపాలన సాగిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలుభరత్ సింహారెడ్డి అంజన్ రెడ్డి మోహన్ రెడ్డి పిడెం లక్ష్మయ్య లంకల నరసింహారెడ్డి లంకల గోపాల్ రెడ్డి కక్కునూరు సుదర్శన్ రెడ్డి కమ్మరిపట్ట సీనయ్య కమ్మరిపట్ట రవీందర్ గాలి నరసింహులు రుస్తు నరసింహులు చంద్రశేఖర్ పిడం రాజ్కుమార్ పిడెం లింగమయ్య పిడెం చంద్రమౌళి పిడెం ప్రసాద్ పిడెం ప్రసాద్ కమ్మరిపట్ట బావయ్య గంగాపురం యాదిరెడ్డి ముష్టి నర్సింలు, పురుషోత్తం రెడ్డి,గాలి చంద్రకాంత్, కమ్మరపట్ట వెంకటయ్య తదితరులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం పాటను విడుదల చేసిన సీనియర్ న్యాయవాది సి.వి.ఎల్. నరసింహారావు : మంద శ్రీనివాస్



**హైదరాబాద్‌బీ ప్రతినిధి, డిసెంబర్, 22 (ప్రజా వినికిడి)**
హైదరాబాద్ లోని రవీంద్ర భారతి వేదికగా ప్రముఖ టీఎస్, ఏపీ సీనియర్ న్యాయవాది, నటుడు సి.వి.ఎల్. నరసింహారావు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఉద్యమ పాటను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ న్యాయవాది పట్టం వెంకటేశ్వర్లు మరియు రంగారెడ్డి జిల్లా కోర్టు లైఫ్ మెంబర్ న్యాయవాది శ్రీనివాస్ మంద పిలుపుమేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా సి.వి.ఎల్. నరసింహారావు మాట్లాడుతూ, న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, దాడులు, అవమానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే శక్తి ఒక ఉద్యమ పాటకు ఉందని అన్నారు. తూటా కంటే పదునైన ఆయుధం పాటేనని పేర్కొంటూ, ఈ ఉద్యమ పాట ప్రతి న్యాయవాదిలో చైతన్యం నింపుతుందని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ సాధనకు ఇది తొలి మెట్టుగా నిలుస్తుందని కొనియాడారు. ఈ పాటను రచించి, స్వయంగా పాడిన న్యాయవాది శ్రీనివాస్ మందను ఆయన అభినందించి సత్కరించారు. సీనియర్ న్యాయవాది పట్టం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు, ఆవేదనలను ఒక పాట రూపంలో మలచి ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఆయన కృషి నిజంగా ప్రశంసనీయం అని అన్నారు. న్యాయవాదుల ఉద్యమానికి ఈ పాట ఒక ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే న్యాయవాది మోహన్ తన అద్భుత గాత్రంతో పాటలు పాడి సభికులను మంత్రముగ్ధులను చేసిన సందర్భంగా, సి.వి.ఎల్. నరసింహారావు పట్టం వెంకటేశ్వర్లు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు న్యాయవాది శ్రీనివాస్ మంద మాట్లాడుతూ, ఒక న్యాయవాది పై దాడి జరిగినప్పుడు లేదా హత్యాయత్నం జరిగినప్పుడు కొద్దిరోజులపాటు మాత్రమే “వి వాంట్ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్” అంటూ ఆందోళనలు చేసి, తర్వాత అందరూ తమ పనుల్లో నిమగ్నమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు కొన్ని వార్తాపత్రికల్లో చివరి పేజీలో ఒక మూలన మాత్రమే ప్రచురితమవడం తనను తీవ్రంగా బాధించిందన్నారు. తాను రచించి పాడిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఉద్యమ పాటను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని తెలిపారు. బార్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు,పాలసీలు ఇస్తామని హామీలు ఇస్తున్నారని,కానీ ఒక న్యాయవాది ప్రాణాలతో ఉన్నప్పుడే ఆ హక్కుల కోసం పోరాడగలడని అన్నారు.దాడుల్లో న్యాయవాది ప్రాణాలు కోల్పోతే,ఆ తర్వాత ఇచ్చే నష్టపరిహారం, ఉద్యోగం,ఇల్లు ఎవరికీ అవసరం ఉంటుందని ప్రశ్నించారు. న్యాయవాదుల రక్షణ చట్టం సాధించే వరకు తన పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మంద ప్రభాకర్, నరసింహ, శ్రవణ్, అరుణ్, శ్రీకాంత్, ధనలక్ష్మి, కళ్యాణి, వీణ,మోహన్, సుమంత్,సోను ఋషి, బాలరాజ్,సాయి తేజ తదితర న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని, న్యాయవాదుల రక్షణ చట్ట ఉద్యమానికి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేతన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా,

### జిల్లేడు గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బెక్యం మౌనిక శశిధర్

### గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం





**ప్రజావినికిడి,(షాద్ నగర్)బీ** గ్రామపంచాయతీ కార్యాలయంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం బెక్కెం మౌనిక అను నేను జిల్లేడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా దైవ సాక్షిగా గ్రామ ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలంలోని జిల్లేడు గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బెక్యం మౌనిక శశిధర్ ,ఉప సర్పంచ్,వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ మౌనిక మాట్లాడుతూ జిల్లేడు గ్రామ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో తెలిపారు. ఎన్నికలవరకే పోటీ ఉంటుందని పోటీలో ఒకరే గెలుస్తారని ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయి కనుక పార్టీలకు అతీతంగా రాగద్వేషాలకు తావులేకుండా గ్రామభివృద్ధి కొరకు అందరం కలిసి మెలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం,ఉప సర్పంచ్ గా ఆవుల శివశంకర్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం





**ప్రజావినికిడి,(నందిగామ):** మండలంలోని చేగూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా మంకాల శ్రీశైలం,ఉప సర్పంచ్ గా ఆవుల శివశంకర్,వార్డు సభ్యులుగా,మాన్య స్వాతి,కావలి అర్చన, మంచనపల్లి భాస్కర్ గౌడ్, సోలిపేట విగ్నేశ్వరి,మహమ్మద్ ఖలీద్, పప్పే పూజిత, గోనుకుర్తి రాజశేఖర్, బిరెడ్డి రాయపురెడ్డి, ప్రమాణ స్వీకారం చేశారు, అనంతరం సర్పంచ్ మంకల శ్రీశైలం మాట్లాడుతూ,గ్రామ ప్రజల సంపూర్ణ విశ్వాసమే ఈరోజు నన్ను సర్పంచ్ గా నిలబెట్టయని..చేగూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంలా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని తెలిపారు. కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, గ్రామ పెద్దలు, అలాగే గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రతి వార్డుకూ సమాన ప్రాధాన్యత,పారదర్శక పరిపాలన,అందిస్తూ గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధి పథకాలను అమలు చేస్తానని తెలిపారు.గ్రామ సేవలో నిరంతరం ఉంటానని దీమా వ్యక్తం చేశారు.

## బీమారం గ్రామ సర్పంచ్ గా ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, భీమారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన భీమారం గ్రామ సర్పంచ్ ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బీమారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా మాట్లాడుతూ,గ్రామ ప్రజలు తనను ఆదరించి భారీ మద్దతుతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, మౌలిక వసతుల కల్పనతో పాటు పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని సమిష్టిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు,యువత, ప్రజలు నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలనుండి ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పూలమాల,శాల్వతో ఘనంగా సన్మానించారు.

# రన్‌వెపై నేలపై కూర్చుని పరీక్ష

### ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

**భువనేశ్వర్,డిసెంబర్ 22 :** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐటిఐ శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు.

## కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా సరిత శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం

**ప్రజావినికిడి,(పూడూర్):** వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, కుత్బుల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూర్ మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సరిత శ్రీకాంత్ రెడ్డి,మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి భారీ మద్దతుతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, మౌలిక వసతుల కల్పనతో పాటు పరిశుభ్రత,తాగునీరు,డ్రైనేజీ, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని సమిష్టిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.




ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు,యువత,పెద్ద ఎత్తున పాల్గొని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పూలమాల,శాల్వతో ఘనంగా సన్మానించారు.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో మామిడిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతా..

### పారదర్శక పాలనతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. సర్పంచ్ హన్మంత్ రెడ్డి..

### సర్పంచ్‌గా హన్మంత్ రెడ్డి,ఉప సర్పంచ్‌గా రాజు బాధ్యతలు స్వీకరణ..

### పదవి స్వీకరించిన మొదటి రోజే ప్రామాణిక మంచి నీరు ఏర్పాటు కు శ్రీకారం..



**ప్రజావినికిడి,(నందిగామ):**
నందిగామ మండలం మామిడి పల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గా మోత్కూరు హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా మామిల్ల పల్లి రాజు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వార్డు సభ్యులుగా చిర్ర ప్రభాకర్,ఉడుత ప్రభు, మామిల్ల పల్లి అనిత, కారే శ్రీకాంత్, తూర్పు ఉషారాణి,ఆలూరు శ్రీపాల్ రెడ్డి,ఎండి సమీరా బేగం, జినుకుంట్ల రాఘవేందర్ గౌడ్, జినుకుంట్ల మమతలు తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఎంఈవో జి.శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోత్కూరు హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ పారదర్శక పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారం తో ఆదర్శ గ్రామంగా నిలుపుతానని అన్నారు. ప్రచారం చేస్తున్న సందర్భంలో ఈ వార్డులో తాగునీటి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చింది. గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ప్రామాణిక మంచి నీరు అందించేందుకు కొబ్బరి కాయ కొట్టి పూజ చేసి బోర్ వేల్ కు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి బీజం వేసామని స్పష్టం చేశారు. అలాగే మహిళా సంఘాలకు భవనం,వీధిలైట్లు, అండర్ డ్రైనేజ్, తదితర సమస్యలను అతి త్వరలోనే నెరవేర్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని స్పష్టం



చేశారు. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మీ పరిపాలనతో ప్రజల మనసును గెలవాలి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### షాద్ నగర్ లో పలు నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మీ పరిపాలనతో ప్రజల యొక్క మనసు గెలవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను కోరారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలోని మొదళ్ళగూడ సర్పంచ్ పెంద్యాల అరుణ రాజు,మామిడిపల్లి సర్పంచ్ మోత్కూర్ హనుమంత్ రెడ్డి,శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మక్రిష్ణయ్య, మొత్కుల గూడ సర్పంచ్ జట్ట లావణ్య రమేష్,ఈదులపల్లి సర్పంచ్ బి.సులోచనగణేష్ గౌడ్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,వెంకమ్మగూడ సర్పంచ్ గొల్లపల్లి అశోక్,తీగపూర్ సర్పంచ్ బీరంగూడ జయప్రదజగన్ మోహన్ రెడ్డి,మెల్లగూడ సర్పంచ్ ఇస్లావత్ మంగారవి నాయక్,ఇన్ముల్ నార్వ సర్పంచ్ లలితగోపాల్ నాయక్,చాకలిదాని గుట్ట సర్పంచ్ గబ్రూ చౌహన్,రంగపూర్ సర్పంచ్ గోగు అంజమ్మ,అదేవిధంగా ఉపసర్పంచుల వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై, సర్పంచులకు,ఉపసర్పంచులకు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు రాబోయే ఐదేళ్లలో ప్రజలకు అవసరమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారి యొక్క మనసును గెలవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఓ టి సి హాలిడేస్ టూర్స్ నూతన కార్యాలయం ను ఘనంగా ప్రారంభోత్సవం చేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్

**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఓటీసీ హాలిడేస్ టూర్స్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నేటి పరిస్థితుల్లో ప్రజలకు సురక్షితమైన, నమ్మకమైన మరియు నాణ్యమైన ప్రయాణ సేవలు ఎంతో అవసరమని



పేర్కొన్నారు. అలాంటి అవసరాన్ని గుర్తించి ఎస్ఓటిసి హాలిడే టూర్స్ సంస్థ నాగోల్ డివిజన్‌లో ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. అలాగే సంస్థ యాజమాన్య మైన చిక్కుడు రమేష్,కాట ప్రభాకర్, ప్రవీణ్ కుమార్ రావడానికి,పూజారి ప్రశాంత్ గౌడ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ సిద్దల ఐలయ్య రమేష్,సాయి తదితరులు పాల్గొని సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనీల్ రావిపూడి అదుర్స్
# ఎఐతో ప్రచార వీడియో వైరల్



సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వరుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి? ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్ట్రాటజీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా' అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷–లాన్‌లో ఉన్నారు. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు.నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 12న భారీ స్థాయిలో విడుదల కానుంది. అలాగే వెంకీ మామ (వెంకటేష్) ఈ మూవీలో తొలిసారి చిరంజీవితో కలిసి గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.

# ఉగాది నాటికి నంది అవార్డులు
## మంత్రి కందుల దుర్గేశ్



కందుల దుర్గేశ్‌సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడిఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రిటాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.



# సమంతకూ తప్పని అభిమానుల తాకిడి

అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.



# బుట్ట బొమ్మ లైనప్.. లక్కు తగిలితే మాత్రం..!

బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో గ్యాప్ తీసుకున్నా కూడా తమిళ, హిందీ భాషల్లో ఆఫర్లు అందుకుంటుంది. రాధే శ్యాం తర్వాత మహేష్ బాబు గుంటూరు కారం సినిమాకు ముందు సైన్ చేసిన అమ్మడు ఆ తర్వాత ప్రాజెక్ట్ నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి అమ్మడికి తెలుగులో అవకాశాలు లేవు. స్టార్ ఛాన్స్ లే కాదు మీడియం రేంజ్ హీరోలు కూడా పూజాని తీసుకోలేదు. ఐతే ఈ టైంలో పూజా హెగ్దేకి తమిళ పరిశ్రమ అండగా ఉంది. సూర్యతో రెట్రో చేసిన అమ్మడు అది రిజల్ట్ ఎలా ఉన్నా కూడా మరో రెండు ఛాన్స్ లు ఇచ్చింది. దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో.. పూజా హెగ్దే తమిళ్ లో ప్రస్తుతం లారెన్స్ తో కాంచన 4, దళపతి విజయ్ తో జన నాయగన్ చేస్తుంది. ఈ రెండిటితో పాటు ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో ఛాన్స్ పట్టేసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడితి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమాలో పూజా బేబ్ హీరోయిన్ గా నటిస్తుంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఇదే కాకుండా బాలీవుడ్ లో హై జవాని తో ఇష్క్ హోనా హై సినిమా కూడా చేస్తుంది అమ్మడు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా సెట్స్ మీద ఉంది. బాలీవుడ్ లో స్టార్ రేంజ్ కోసం ట్రై చేసిన పూజా హెగ్దే అక్కడ వరుస సినిమాలు చేస్తున్నా పెద్దగా క్రేజ్ రాలేదు. తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా సరైన టైం లో మళ్లీ ఇక్కడ అవకాశాలు లేకుండా అయ్యింది. ఐతే ప్రస్తుతం అమ్మడి చేతిలో 4 సినిమాలు లైన్ లో ఉన్నాయి. వీటితో కచ్చితంగా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది పూజా హెగ్దే. పూజా హెగ్దే థై షోకి సెపరేట్ ఫ్యాన్స్.. పూజా హెగ్దే సినిమాలో ఉందంటే గ్లామర్ కి ఢోకా లేదన్నట్టే లెక్క. అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. మొన్నటిదాకా సౌత్ లో తనకు ఉన్న పాపులారిటీతో సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో నెట్టుకొచ్చిన పూజా హెగ్దే ఇప్పుడు తన పూర్తి ఫోకస్ సినిమాలే అనేస్తుంది. దుల్కర్ సినిమాతో తెలుగులో సత్తా చాటాలని చూస్తున్న అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి. పూజా హెగ్దే మాత్రం తనకు అవకాశాలు ఉన్నా లేకపోయినా కాన్ఫిడెన్స్ ని మాత్రం లూజ్ అవ్వట్లేదు. తెలుగులో టైర్ 2 హీరోలతో అయినా నటించేందుకు అమ్మడు రెడీ అనేస్తుంది. దుల్కర్ సినిమా తర్వాత ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీ..
## తాను గీసిన చిత్రపటం అందజేత



హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీబ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన రాష్ట్రపతిప్రతిగా తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రాన్ని రాష్ట్రపతికి బహూకరించిన బ్రహ్మీటాలీవుడ్ హాస్యనటుడు బ్రహ్మానందం నిన్న (ఆదివారం) హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి బ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ప్రతిగా బ్రహ్మానందం తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ఇద్దరూ కొంతసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ భేటీకి గల కారణం అధికారికంగా వెల్లడికాలేదు. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్రహ్మీ కేవలం నటుడే కాకుండా గొప్ప చిత్రకారుడు కూడా. ముఖ్యంగా పెన్సిల్ ఆర్ట్‌లో దేవుళ్ల చిత్రాలను అద్భుతంగా గీస్తారు. ఖాళీ సమయాల్లో తన మనసుకు నచ్చిన చిత్రాలను గీయడం ఆయనకు ఎంతో ఇష్టం. ఆయా చిత్రాలను తనను కలిసే ప్రముఖులకు బహుమతిగా అందించడం బ్రహ్మానందం ప్రత్యేకత. కృష్ణంరాజు నుంచి రామ్ చరణ్ వరకు ఎంతోమందికి ఆయన గీసిన చిత్రాలను అందించారు. కాగా, వయోభారంతో ఇటీవల సినిమాల సంఖ్య తగ్గించినా అప్పుడప్పుడు ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను నవ్విస్తూనే ఉన్నారాయన. తాజాగా విడుదలైన 'గుర్రం పాపిరెడ్డి' సినిమాలో ఆయన సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రపతితో సమావేశమైన ఈ సందర్భం బ్రహ్మానందం వ్యక్తిత్వానికి మరో గౌరవ ఘట్టంగా సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది.ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

-----




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613